క్లుప్తంగా

నేడు మంత్రి రాక

చిట్యాల : పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రానున్నట్లు బుధవారం చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం లక్ష్మీగార్డెన్స్‌లో సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

6న బీఆర్‌ఎస్ సమావేశం

నల్లగొండ : ఈ నెల 6న బీఆర్‌ఎస్ నల్లగొండ నియోజకవర్గ సమావేశాన్ని హైదరాబాద్ రోడ్డులోని జిల్లా నూతన కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీంద్రరావు సమావేశానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి



నాంపల్లి : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ బుధవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక



శంకర్, అధ్యక్షుడు

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా సూర శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఆ గ్రామంలో ఎన్నికల అధికారి మురళి సమక్షంలో మత్స్య కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సుక్క శ్రీశైలం, కార్యదర్శిగా సూర చిన్న శంకర్, డైరెక్టర్లుగా అన్నాలకు నర్సింహ, సూర వెంకటేష్, సురేష్, శ్రీశైలం, నగేష్, రమేష్‌లు ఎన్నికయ్యారు.

దగ్ధమైన ఇంటి పరిశీలన

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 6వ వార్డు జంగాల కాలనీలో పర్వతం నాగరాజు ఇంట్లో గ్యాస్ లీకై ఇల్లు దగ్ధమైన విషయం విదితమే. దగ్ధమైన ఇంటిని బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసి మనోధైర్యం కల్పించారు.

బీజేపీ కన్వీనర్‌గా భిక్షం



మునుగోడు : బీజేపీ మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన దూడల భిక్షంగౌడ్‌ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు భిక్షంగౌడ్‌కు బుధవారం మునుగోడులోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి నియమాక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా మునుగోడు ఇన్‌చార్జ్ ఎం. అంజయ్యయాదవ్, నాయకులు నారాయణయాదవ్, రమణగోని శంకర్, బత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, భిక్షపతి, భవనం మధుసూదన్‌రెడ్డి, బొడిగె అశోక్‌గౌడ్, ఉదయకృష్ణ తదితులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన అందుగుల పార్వతమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ బుధవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, అంజి, సైదులు, బల్గూరి మల్లయ్య, సురేష్, సహదేవ్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డీఎస్‌ఓ తనిఖీ



స్టాక్‌ను పరిశీలిస్తున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని పౌర సరఫరాల మండల స్థాయి స్టాక్ కేంద్రాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఊర వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని గురువారం నుంచి కార్డుదారులకు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం శ్రీరామకృష్ణ రైస్ మిల్లును తనిఖీ చేశారు. వారి వెంట మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి విశ్వనాథం ఉన్నారు.

సంతకాల సేకరణ

నకిరేకల్ : డాక్టర్ విశారదన్ మహరాజ్ చేపట్టిన స్వరాజ్ పాదయాత్రకు సంఘీభావంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా నకిరేకల్‌లో దళిత శక్తి ప్రోగ్రాం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వెంకన్న, రవీందర్, సైదులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

కాసులు ఇస్తే కరెంట్ ఫ్రీ !

- లంచం ఇస్తేనే కొత్త విద్యుత్ కనెక్షన్
- కొందరికి మీటర్ లేకున్నా విద్యుత్ సరఫరా
- సామాన్యులను ఇబ్బంది పెడుతున్న మునుగోడులోని ఓ ఉద్యోగి



మునుగోడులోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో బోరు మోటార్‌కు స్తంభం నుంచి నేరుగా ఇచ్చిన కనెక్షన్



మునుగోడు శివారులో ఓ నూతన కట్టడానికి మీటరు లేకుండా ఉచితంగా ఇచ్చిన కనెక్షన్

మునుగోడు : పెరిగిన విద్యుత్ ధరలు చెల్లించలేక కొందరు వాటిని తప్పించుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి అండ ఉంటే ప్రతినెలా వచ్చే బిల్లును నామమాత్రంగా చెల్లించి లాభపడవచ్చని ఆలోచిస్తుంటారు. మునుగోడు మండలంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి పనితీరు చూస్తుంటే అది నిజమేనని అనిపిస్తుంది. ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తుండడంతో సంస్థలకు వస్తున్న నష్టాలు ఎలా ఎదుర్కోవాలో తెలియక నానా తంటాలు పడుతుంటే, ఆ ఉద్యోగి కాసులకు కక్కుర్తిపడి కొందరికి ఉచితంగా కరెంట్ ఇస్తూ ప్రభుత్వానికి మరింత నష్టం తీసుకొస్తున్నాడు. అదే పేదవారు బిల్లు కాస్త ఆలస్యంగా చెల్లించినా ఊరుకోడు. నూతన కనెక్షన్‌కు డీడీ కట్టినా అతడికి ఎంతోకొంత ముట్టజెప్పితే తప్ప విద్యుత్ కనెక్షన్ ఇవ్వడు. నిత్యం పేదలను ఇబ్బంది పెడుతూ వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న ఆ ఉద్యోగిపై తగిన ఆధారాలతో కొందరు యువకులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ చేసినా పట్టించుకునే నాథులే కరువయ్యారు.

ఫ్రీగా ఇస్తుంది ఇలా..

సాధారణంగా ఎవరైనా విద్యుత్ అవసరం ఉంటే నిబంధనల ప్రకారం మీటర్ కోసం డీడీ కట్టి కనెక్షన్ తీసుకోవాలి. కానీ మునుగోడులో అలాంటి నిబంధనలు ఏమీ లేకుండా ఆ ఉద్యోగికి ఎంతోకొంత ముట్టజెప్పితే చాలు.. ఐదారు నెలలపాటు విద్యుత్ కనెక్షన్ ఇస్తాడు. అదే ఎవరైనా డీడీ కట్టుకొని నూతన కనెక్షన్ కోసం వస్తే మాత్రం వెంటనే వాళ్లకు కనెక్షన్ ఇవ్వకుండా రోజుల తరబడి కాలయాపన చేస్తుంటాడు. తనకు ఎంతోకొంత ఇవ్వాలని, లక్షలు ఖర్చు పెట్టుకుని ఇక్కడ పోస్టింగ్ తీసుకున్నానని చెబుతాడు. అధికంగా విద్యుత్ వినియోగించే వ్యాపారుల వద్ద నెలకు రూ. 5వేల నుంచి రూ.10 వేల వరకు తీసుకొని ఆ వ్యాపారులకు నామమాత్రం బిల్లు వచ్చేలా చేస్తాడు. 20 రోజులపాటు పనిచేయని మీటర్లు పెట్టి తీరా రీడింగ్ తీసే సమయంలో తిరిగి పనిచేసే మీటర్లను బిగిస్తుంటాడు.

ప్రైవేట్ వ్యక్తితో పనులు చేయిస్తూ..

అంతేకాకుండా తాను ఇంటికి వినియోగించుకునే విద్యుత్‌కు మీటర్ ఉన్నప్పటికీ ఆ మీటర్ ద్వారా విద్యుత్ వినియోగించకుండా మరొక సర్వీస్ వైర్ పెట్టుకొని విద్యుత్ వినియోగించి బిల్లు తప్పించుకుంటున్నాడు. ఇలా అతడి ఇంటికే కాకుండా పెద్ద వ్యాపారులకు సైతం ఇలానే సూచనలు ఇచ్చి ఎవరైన తనిఖీకి వచ్చే సమయంలో వాటిని తొలగింపజేస్తున్నట్లు విశ్వసనీన సమాచారం. ఇదంతా ఆ ఉద్యోగి చేయకుండా ప్రైవేటుగా ఓ యువకుడికి నెలకు రూ. 5వేల చొప్పున ఇచ్చి చేయిస్తుంటాడు. ఆ యువకుడే నెలవారీ మామూళ్లు వసూలు చేయడంతోపాటు మీటర్లు మార్చడం, ఇతర పనులు చేస్తుంటాడు. సంబంధిత ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు చెప్పినా పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు ఆ ఉద్యోగి ఆగడాలపై ప్రత్యేక నిఘా పెట్టి విద్యుత్ చౌర్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

రైతు సంక్షేమానికి సీఎం పెద్దపీట



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ రూరల్ : రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గుండ్లపల్లి వద్ద డీ 37 ఫీడర్ ద్వారా బుధవారం ఆయన నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల కోసం రైతు బీమా, రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. రైతుల కోసం బీజేపీ ఒక్క మంచి పథకం కూడా చేపట్టలేదన్నారు. నీటిని వృథా చేయకుండా చివరి రైతులకు అందేలా రైతులు సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, సర్పంచ్ పంతంగి సరితశ్రీనాథ్‌గౌడ్, ఎంపీటీసీ ఇరిగి సహదేవ్, సింగిల్ విండోల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆలకుంట్ల నాగరత్నం రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, బకరం వెంకన్న, మల్లేష్‌గౌడ్, తవిటి కృష్ణ, గుండెబోయిన జంగయ్య, విమలమ్మ, బడుపుల శంకర్, నర్సిరెడ్డి, వెంకటగిరి పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



సభ్యత్వం అందజేస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

చిట్యాల : గ్రామాల్లోని గ్రంథాలయాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. చిట్యాలలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను శాఖా గ్రంథాలయ అధ్యక్షుడు దాసరి నర్సింహను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ భవనానికి రంగులు వేయించడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. మొదటిసారిగా చిట్యాలకు వచ్చిన గ్రంథాలయ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డిని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, గ్రంథాలయ అధికారి సందినేని అనిల్ కుమార్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, మానికశేఖర్, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బోందయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, వెలిమినేటి రవీందర్‌రెడ్డి, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



చిట్యాల : క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు, విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఎలికట్టె గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మయాదగిరిగౌడ్, సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపీటీసీ గొలనుగొండ దశరథ, టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉస్కిళ్ళ నాగరాజు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

కట్టంగూర్ : మండలంలోని దుగినవెల్లి గ్రామానికి చెందిన ఊట్కూరి సుధాకర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. బాధితుడికి తక్షణ చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2.50 లక్షల విలువగల ఎల్‌ఓసీని బుధవారం నార్కట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, పార్టీ మండల అధ్యక్షులు ఏడుకొండలు, సర్పంచ్ వనం సైదమ్మదుర్గయ్య, చిత్రం శంకర్ ఉన్నారు.

యువజన నాయకులు సైనికుల్లా పనిచేయాలి

మునుగోడు : కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు యువజన నాయకులు సైనికుల్లా పనిచేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్ కోరారు. బుధవారం మునుగోడులో యూత్ జోడో, బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మందుల సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, సురిగి నర్సింహగౌడ్, ఆరేళ్ల సైదులు, నక్క వెంకన్న, నీరుడు శేఖర్, సురిగి రమేష్, శ్యామ్, వేణు, గణేశ్, రాజు, రాము, యువజన కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి



నల్లగొండ : బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

నల్లగొండ : జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుభద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నో అవరోధాలను ఎదుర్కొని అంధ విద్యార్థుల కోసం లూయిస్ బ్రెయిలీ లిపిని కనుగొన్నాడన్నారు.

అంధుల పాఠశాలలో..

లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి వేడుకలను బుధవారం డ్వాబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నలగొండ ఆర్డీఓ జయచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఎస్ఆర్ఐ సందీప్ మాతృమూర్తి అనురాధ సమకూర్చిన బహుమతులను ఆర్డీఓ అందించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మారం గోపాల్‌రెడ్డి, రంగారావు, ముత్తిలింగం, పాపిరెడ్డి, మల్లికార్జునచారి, లక్ష్మీనారాయణరావు, గౌరై వెంకట్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు, సీతారామరావు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు చల్లోజు శ్రీనివాస్, కేంద్రం నిర్వాహకులు బాణాల సునీత, సబిత, రాపర్తి నరసమ్మ శోభన్‌బాబు తదితులు ఉన్నారు.

వేధిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయండి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ గోపి

నల్లగొండ క్రైం : బాలికలను ఆకతాయిలు వేధిస్తే నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని నల్లగొండ వన్ టౌన్ సీఐ గోపి అన్నారు. బుధవారం స్థానిక కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలలో బాలికలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వెంటపడి వేధించడం, అసభ్యంగా మాట్లాడడం, వెకిలి చేష్టలతో ఇబ్బంది పెడితే వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేసేవారి వివరాలు గోప్యంగా ఉంచి వేధించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. షీ టీం పోలీస్‌లకుకూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి మాలధారుల ధర్నా



ధర్నా చేస్తున్న అయ్యప్పమాలధారులు

నాంపల్లి : హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా అయ్యప్ప స్వామిపై అనుచితంగా మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అయ్యప్ప మాలధారులు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు వెంట బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, వ్యాపార దుకాణాలను బంద్ చేయించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గంటపాటు ధర్నా చేశారు. వీడియో పోస్ట్ చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్‌కు తరలించిన పోలీసులు

అయ్యప్పస్వామిపై అనుచిత వాక్యాలు చేసి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మండల కేంద్రానికి చెందిన కొరె సాయిరాంపై కేసు నమోదు చేసి దేవరకొండ కోర్టులో బుధవారం హాజరుపరిచామని, అతడికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర మతానికి సంబంధించిన వారి మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లాడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల : మండల స్థాయి బోధనభ్యాసన ఉపకరణాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వనజ, భవిత ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీతలను బుధవారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎ స్లీవమ్మ సన్మానించారు. ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, శ్రీదేవి, రూప, ఎస్ఎంసీ చైర్మన్ గోలి భాస్కర్, మాధవి పాల్గొన్నారు.

గీతకార్మికుడికి చెక్కు అందజేత

కట్టంగూర్ : మండలంలోని బొల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధి పెరిందేవిగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పెద్ది సతీష్ ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి గాయాలపాలయ్యాడు. ఈ మేరకు అతడి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణసాయంగా కల్లుగీత కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.15 వేల చెక్కును కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుగోని సీతారాములు బుధవారం అందజేశారు. ఆయన వెంట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్, మండల కార్యదర్శి దండెంపల్లి శ్రీను, తండు నర్సింహ, గుడుగుంట్ల బుచ్చిరాములు ఉన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు..

చండూరు : మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన నందికొండ భూపాల్‌రెడ్డికి మంజూరైన రూ.60 వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అందజేశారు. కార్యక్రమంలో కస్తాల గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దోటి శ్రీనివాసులు, సర్పంచ్ మెండు ద్రౌపతమ్మ వెంకట్‌రెడ్డి, రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యుడు మెరుగు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

శాలిగౌరారం : ఈ నెల 11న హైదరాబాద్‌లో జరుగనున్న కేజీబీవీ బోధనేతర సిబ్బంది యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇందూరు సాగర్ కోరారు. మండల కేంద్రంలోని కేజీబీవీ ఎదుట మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా ప్రతినిధి అనురాధ, స్థానిక కేజీబీవీ బోధనేతర సిబ్బంది నర్మద, శోభ, విజయలక్ష్మి, పూలమ్మ, రాములమ్మ, నాగమ్మ, యాదమ్మ, రమణ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

చండూరు : రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం తేరట్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, కట్ట ప్రభాకర్, శ్రీను, కొండయ్య, ఓర్సు వెంకన్న తదితరులున్నారు.

7న బీజేపీ వర్చువల్ సభ



మాట్లాడుతున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ : ఈ నెల 7వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా నిర్వహిస్తున్న వర్చువల్ సభకు పార్టీ నాయకులు హాజరుకావాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం నల్లగొండలో నిర్వహించిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండలోని ఏచూరి గార్డెన్‌లో నిర్వహించే వర్చువల్ సభకు బీజేపీ నల్లగొండ అసెంబ్లీ బూత్ కమిటీల్లోని ప్రతి కార్యకర్త హాజరు కావాలని కోరారు. పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పోతెపాక సాంబయ్య, యాదగిరిచారి, లింగస్వామి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పులకరం భిక్షం, నవీన్, పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగుల మల్లయ్య మృతికి గుత్తా సంతాపం

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ తండ్రి మల్లయ్య (87) మృతికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కమలాకర్‌కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గుత్తా

నల్లగొండ : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ దుబ్బా అశోక్ సుందర్, ఐతగోని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, యాదగిరిరావు, పాదూరి ఇంద్రసేనారెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



నల్లగొండ టౌన్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు జవహర్‌లాల్

నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను జిల్లా పెన్షనర్స్ భవన్‌లో బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పుల్లయ్య, కేశవాచారి, మహబూబ్ హుస్సేన్, వెంకటయ్య, రవిప్రసాద్, శేషారెడ్డి, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

నల్లగొండ అగ్రికల్చర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మంత్రి జగదీశ్ రెడ్డి ఆవిష్కరించినట్లు సంస్థ జిల్లా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పాడి ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా కృత్రిమ గర్భాధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆడదూడల పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ డాక్టర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

పోపా క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : పద్మశాలి అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం నల్లగొండలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావిరాల నర్సయ్య, ఎస్టీటీ మార్కెట్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు చంద్రయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు పున్న గణేశ్, రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, గుర్రం ధనలక్ష్మివెంకన్న, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు మహాసభ బలోపేతానికి కృషి

జిల్లాలో మున్నూరుకాపు మహాసభ బలోపేతానికి కృషి చేస్తామని సంఘం జిల్లా అధ్యక్షుడు కంచనపల్లి జవహర్‌లాల్ అన్నారు. బుధవారం స్థానిక మున్నూరు కాపు మహాసభ కార్యాలయంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్లగొండ ఆంజనేయులు, నేతి రఘుపతి, కాటం సునిల్‌కుమార్, గౌరవాధ్యక్షుడు మేకల వెంకన్న, ప్రధాన కార్యదర్శి నాగులంచ స్వామి, ఉపాధ్యక్షుడు ఆవుల రాములు, తోకల వెంకటకృష్ణ, కందిగట్ల సత్తయ్య, పంతులు శ్రీనివాస్, శివశెట్టి సత్యనారాయణ, సుంకరి రాజారాం, ఉదయ్‌కుమార్, పందిరి శ్యాంసుందర్, నేతి విప్లవ్‌కుమార్, కోట్ల చంద్రశేఖర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న వీరయ్య దంపతులు

నకిరేకల్ : మండలంలోని తాటికల్ శివారులో గల లయన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నకిరేకల్‌లోని మార్కెట్ రోడ్డులో నివాసం ఉంటున్న రాచమల్ల వీరయ్య–పరమేశ్వరి దంపతుల కుమారుడు వర్షిత్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



పుష్పగుచ్ఛం అందిస్తున్న దైద రవీందర్

నకిరేకల్ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లో బుధవారం దైద రవీందర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు కొండ శంకర్‌గౌడ్, ముద్దం విజయ్, యూసఫ్, దేవిక, చాణక్య తదితరులు ఉన్నారు.

పోరాటయోధురాలు కమలమ్మ

నల్లగొండ టౌన్ : కాసర్ల కమలమ్మ మహాపోరాటయోధురాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం బాదగూడెంలో జరిగిన కాసర్ల కమలమ్మ సంతాపసభలో ఆయన పాల్గొని కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలమ్మ చిన్నతనంలోనే తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో చేరి వీరోచిత పోరాటం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో ఎండీ సలీం, సయ్యద్ హాషం, సరోజ, తుమ్మల వీరారెడ్డి, గంజి మురళీధర్, మధుసూదన్ రెడ్డి, నారాయణరెడ్డి, కాసర్ల గౌతంరెడ్డి, నర్మద, విశాలాంధ్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతేజం విశిష్ట సేవా పురస్కారానికి ఎంపిక



బాషపాక రవి

నార్కట్‌పల్లి : పుడమి సాహితీ వేదిక 4వ వార్షికోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ బాషపాక రవికుమార్‌ను తెలుగు తేజం విశిష్ట సేవా పురస్కారానికి ఎంపిక చేసినట్లు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ నెల 8వ తేదీన చిట్యాలలో పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.